ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 17-4-1966

అనుభవం నేర్పిన పాఠాలు

శరత్‌ప్రియాదేవి కురిపిస్తున్న చిరునవ్వుల వానలో అడిసిపోతూ అమాంతం బాబ్బాన్ని అనుభవిస్తున్నాడు గోపాలబాబు. శరత్‌ప్రియాదేవి అందాల కరిడెం దళ్ళనిండుకున్న విద్యావిధురాలు. నల్లంచు ఎర్రటి పట్టుపరికట్టా అమె మిసమిసలాడుతూ సైడ్ బస్సీతో అకర్షణీయంగా కుట్టబడ్డ డెకరేషన్ జాకెట్టుతో తళతళలాడుతూ జిగేలుమనే రవ్వల దుద్దులతో ఆ బాలకు చిందిస్తూ సౌందర్యానికి మారుపేరుగా భర్తను నవ్విస్తూ, కవ్విస్తున్నది శరత్‌ప్రియాదేవి.

"వ్యాపారం యిక భోజనానికి లేస్తారా?" అంది.

"వద్దోయ్...ఇవాల్టికి నీ అంబాన్నే తింటాను...యింకా వేరేభోజనం వద్దు" అన్నాడు గోపాలబాబు.

"ఇంకా నయం ... నన్నే తింటాన న్నారుకాదు...లేవండి...లేవండి భోజనానికి..." నవ్వుతూ, భర్తగారి బాహుబంధనరుండి బైటపడి వంటింట్లోకి తీసింది. గోపాలబాబుకు ఆమెను అమాంతం తినేశక తప్పలేదు

భోంచేస్తూ గోపాలబాబు భార్యతో అన్నాడు..."ఏమోయ్! నిన్నొక చిన్న విషయం అడుగుతాను సరిగ్గా సమాధానం చెప్తావా?"

"ఏమిటది—అడగండి" అంది భర్త కంఠంలో బంగారాలుచుపకూర వేస్తూ...

"శరత్! నీవు చదువుకున్న దానివి... సంస్కారవంతురాలివి.. ఎంతో నవీనంగానూ, నాగరికంగానూ అలంకరించుకుంటూ, ఆధునిక సంప్రదాయానికి అతీతంగా వుంటావు...కానీ నీలో ఒక్కలోపం నాకు గోచరిస్తున్నది"

"ఏమిటది స్వామీ!" దగ్గరగా వచ్చి అడిగింది.

"ఏమీలేదు...నీవు అందరితోనూ సరళంగా ఎందుకు ఉండవు?... అందరితోనూ మిగతా వారి భార్యలలా ఎందుకు కలిసివుండవు? .. ఆధునిక స్త్రీలు ఎంతో కలుపుగోలుగా వుంటున్నారు...మరి నీవు మాత్రం!?...మాటపూర్తిచేయకుండానే కంచంలోని అన్నం మాత్రం పూర్తి చేశాడు...సమాధానం గాలికలేలా నవ్వింది శరత్‌ప్రియాదేవి..

"నిజంగా, నీరియస్‌గా అడిగుతున్నాను..." అన్నాడు మళ్ళీ

"నా కలా పరపురుషులతో కలసి మెలసి తిరగాలనని కానీ మాట్లాడాలని కానీ అనిపించదు అపద్ధతి నాకుఎందుకో నవ్వరు అపద్ధతులలో మొదట్లో ఏమీలేక పోయినా తరవాత, తరవాత పరిణామాలు చాలా అసహ్యంగా తయారవుతాయి. నేను ఎం. ఏ. చదివిన నంతమాత్రాన, నవీనంగా వస్త్రధారణచేసుకున్నంత మాత్రాన అపని మాత్రము నేను చేయలేను ... నలుగురిలో అలిమూనాన్ని విడిచిపెట్టించలేను.. పిలాయి బాళ్ళతోకలసి మెలసినన్ని హితంగా మెలగ లేనిపూర్వకాలపుస్త్రీత్వమేవాలోఉన్నది, అందరితో "పేక్ హాండ్స్" జరపలేను. అది నా మన స్తత్వం..." అంది నవ్వుతూనే.

"చాలాబాగుంది నువ్వువడ్డించే పాంబారు ...కాని. నీతత్వం బాగుండలేదు. అలా కలసి మెలసి తిరిగినంతమాత్రాన నవిషయపరిణామము సంభవిస్తుందో నా కర్థం కానటం లేదు...శ్రీకాంత్... చూడు...అతనికి పెళ్ళయి బాలుగు నెలలు కాలేదు...అతనూ, అతనిభార్యా ఎలా అందర్లో సరదాగా కలసి మెలసి తిరుగుతుంటారో! అన్ని సోషల్ పార్టీలకు ఇద్దరూ హాజరయి అందర్నీ పలుకరిస్తుంటే ఎంతో బాగుంటుంది."

"కావచ్చు...అది వాళ్ళకృషిమయింది. లోకంలో అందరిమన స్తత్వాలూ ఒకేలా వుండవు...ఎవరి అభిరుచులు వాళ్ళవి... స్త్రీ అంత విచ్చలవిడిగా తిరగడం నాకు నచ్చదు... స్త్రీ అలా బజారున పడ్డప్పుడు సంఘంలో స్త్రీస్థానం మారిపోతుంది...అప్పుడు స్త్రీకంటె మరికనయిన వస్తువు వేరొకటి వుండదు...అలాదిగా సంఘంలో స్త్రీకొక ప్రత్యేకస్థానం వుంది ...వాగరికత పేరిట విప్లవం పేరిట. వ్యక్తిగతచేష్టలతో 'స్త్రీ' స్థానాన్ని నిర్వీర్యంలో నడిపించిటం చేసు ప్రోత్సహించకండి".

"ఏమో బాబూ అనిపించదు...మన మనస్సు మన చెప్పుచేతల్లోవుంటే ఏ అనర్థాలూ జాబిల్లవు..."

"పొరపాటు...మనస్సు అధీనంలో వున్నా...పరిస్థితుల ప్రాబల్యం చెలరేగిపోయినప్పుడు...అనర్థాలకు బారితిస్తుంది .. ఎంతమంది ఎన్ని ఉపన్యాసాలు, సద్ధాంతాలు చేసినా...స్త్రీ 'అబల' అదీ త్వం...దేనుపెరిగిన వాతావరణంవేరు" ...నేను అలవర్చుకున్న అలవాటు వేరు

"అదికాదోయ్! శ్రీకాంత్‌తోకాస్తా మాట్లాడితే ఏంబోయింది...అతనిభార్య బాగో అంచనాపూగా ఉంటున్నప్పుడు"

"ఇది ఏమీ వ్యాపారంకాదు...బదులుకు బదులు పిసికోవటానికి...అయినా అతడు మనుష్యులను అదోరకంగా చూస్తాడు. నాకు అతనితో కలుపుగోలుగా ఉండాలనిపించదులే"

"అ శే నీఅనుమానం" అన్నాడు గోపాలబాబు

భర్తకు ఎలా నచ్చచెప్పాలో అర్థం కాలేదు. ప్రపంచనికి అంతా పూర్తిగా

కె.ఎస్.కె. వెంకటేశ్వర్లు

అవగాహన చేసుకోని అమాయకుడనిపించింది శరత్‌ప్రియాదేవికి

* * * *

అల్లవారింది కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత భార్యఅడిచిన కాఫీ చప్పరిస్తూ అన్నాడు గోపాలబాబు" "అమృతం ఈకాఫీముందర ఎందుకూ పనిరాదు"

"అంటే పంచదార ఎక్కువయిందా?

ఇద్దరూ గలగలా నవ్వుకున్నారు. వాతావరణం ప్రశాంతంగా వున్నది పూలచెట్లమంచి మెల్లగావీస్తున్న గాలి మోసుకువస్తున్న పువ్వుసౌరభంఆదంపతులకు అహ్లాదం కలిగించి చిత్తవిత్త అనుభూతులను కలిగిస్తున్నవి ఆగకోళ్ళహాజా కృతిలో అటాలకరిడెలా మిలమిలా మిసమిసలాడే శరత్‌ప్రియాదేవిని దగ్గరకు లాక్కోకుండా ఉండలేకపోయాడు గోపాలబాబు.

"ఇంకా అస్తమానం ఇలాఅయితే ఇక వంటయినట్లేనీరుఅభీమకళ్ళినట్లు!" ఒలవంతాన వదిలించుకొని వంటింట్లోకి వెళ్ళింది శరత్‌ప్రియాదేవి.

భోజనాలు అయితరువాత గోపాలబాబు ఆఫీసుకు వెళ్ళాడు

శరత్‌ప్రియాదేవి పేపరు చదవుతూ ఏవో పుస్తకాలు చదువుతూ రెండు గంటలు గడిపింది ఇంతలో నిలువు చప్పుడయింది... వెళ్ళి తలుపు తీసింది...

"నమస్తే! గోపాలబాబు లేడా?"

ఆంబులము సములుతిరి నున్నటిగ్లాస్లో వంటె నిల్కులాల్చీలో చక్కగా ముస్తాలై మధ్య పాపిడితో చిరునవ్వుల పదనంతో పలుకరించాడు శ్రీకాంత్!

శ్రీకాంత్‌ను చూసి క్షణం నివ్వెరపోయింది శరత్‌ప్రియాదేవి భర్త లేనప్పుడు యిలా వస్తాడని ఊహించనిఅమెకు జవాబు చెప్పటానికి కొంత సేపుపట్టింది

"లేదు...బజారు కళ్ళారు" నమిటను నిదా కప్పుకుంటూ సమ్రతతో చెప్పింది.

"అలాగా! నేను అనుకుంటూవే వున్నానులెండి...ఏదో పనిమీద ఈ దిశన పోతూ ఇలా వచ్చేశాను...ఓ...మీది లేటెస్ట్ బుక్ రేడియోనా?" అంటూ చనువుగా లోనికి వచ్చాడు శ్రీకాంత్. వచ్చి రిడియో ట్యూన్ చేశాడు. శరత్‌ప్రియాదేవికి ఎలా వారించాలో అర్థంకాలేదు. రేడియోలో ఎవరో గాయని మృదు మధురంగా పాడుతున్నది. కూర్చోమని అనకపోవటం సభ్యతకాదని అయిష్టంగానే కూర్చోయని అంది.

శ్రీకాంత్ కూర్చుంటూ "థాంక్సు" అన్నాడు. మళ్ళా శ్రీకాంతేఅన్నాడు: "చూడండి...మీ రొక్కళ్ళె లంకత ఈ యింటిలో ఏగలు మీ శ్రీకారు లేన

(మిగతా 4వ పేజీలో)

భారత రాజ్యాంగ చట్టంపై గాంధీజీ తత్వ ప్రభావం

సుదీర్ఘ మానవ చరిత్రలో యుగపురుషులు. చరిత్ర ప్రసిద్ధిగన్న మహాత్ముల జీవితాలు విషాదాంతంగానే ముగిశాయి తుదిమైన సుఖాల కోసం జీవిత పరమలక్ష్యాన్ని మహాత్ములువిస్మరించలేదు, మహాత్ముల మహత్తరదృష్టి ప్రపంచపు భవిష్యత్తు గురించే తపిస్తుంది. సామాన్యుల హృదయ కవాటాలు లీకటి కుపాలై సమస్యలమయమై, పరిష్కార మార్గం తెలియని ఆగోచర పరిస్థితిలో ఉన్నవాటినే మహాత్ముల హృదయాలు అనంతజ్యోతితో వెలుగుతాయి మహాత్ముల అస్తిత్వజ్యోతి లో కొన్ని వెలుగైన ఆజ్యోతియే సమస్యకు పరిష్కారమై ప్రపంచాన్ని ప్రగతి మార్గాన తిసుకొనిపోతుంది. అటువంటి మహాత్ముల కోవలోనివారేబాపూజీ.

ఈ హత్య ఆంధ్రలో ఒక జాతీయ కవీంద్రులు. అయితే రాజకీయమువిశాల ఆకాశంలో దేదీప్యంగా ప్రకాశించే ఒక నక్షత్రం. గాంధీజీ. కవీంద్రుడు ఒక భావమయితే గాంధీజీ భావ వ్యక్తుడు. కవీంద్రులు సౌందర్య ఆరాధకులై ఆ గాంధీజీ ధర్మ నిర్వహకులు. వివిధ మనస్తత్వాలు కలిగిన పాత్రికేయులు శాస్త్రవేత్తలూ, విజ్ఞానులూ కళాశిల్పులూ రాజకీయ వేత్తలూ, తత్వవేత్తలూ, కళాకారులూ విరిద్దరిముందు విన మ్రులయారు

గాంధీజీ సత్యవాది, అహింసామూర్తి, శాంతి పిపాస భావమూర్తి. సత్య వాయక సిద్ధాంతాల ద్వారా సత్యాన్వేషణ చేశారు, శాంతికై జరిగిన శాంతిమూర్తి, భారతదేశానికిస్వాతంత్ర్యం కూడ. పవిత్ర సేవా భావమూర్తి జీవించిన వారు. దరిద్రులు ఒక చోట బాపూజీ గురించి ఇలా అన్నారు. "బుద్ధుడు మనుకీర్తిస్తు మానవులను అర మానవత్వ దృక్పథంనుంచి మరల్చుటానికి ప్రయత్నించి విఫలమయినట్లుగా గాంధీజీ విఫలం కావచ్చును. కాని జీవితాన్నే ఒక ఆదర్శంగా రూపొందించిన ఆయన యుగయుగాలుగా ప్రజలకు చిరస్మరణీయులు అవుతారు" అహింస, సాత్యాగ్రహమనే మూడు ఆయుధాలతో స్వాతంత్ర్య సంగ్రామంలో రథసారథ్యం వహించి స్వాతంత్ర్యాన్ని తీసుకొని వచ్చిన గాంధీజీ తత్వప్రభావం మన రాజ్యాంగచట్టంపై ఎంతవరకు ఉందో చూద్దాం. గాంధీజీ ఆశయాలు. అదర్శాలు కార్యక్రమాలకు మన రాజ్యాంగచట్టంలో ఎంతవరకు స్థానాన్ని కల్పించారో చూద్దాం. గాంధీజీ తన జీవితాంతం ఈ విషయాలకై నిర్విరామ కృషి చేశారు 1) అస్పృశ్యతా నివారణ 2) మద్యపాన నిషేధం 3) గ్రామ స్వరాజ్యం, 4) సామాజిక వ్యవస్థ 5) మహిళాభ్యుదయం.

అంటరానితనం రూపుమాపటానికి బాపూజీ తన జీవితాన్నే అంకితంచేశారు. అంటరానితనం హిందూమతంపై ఒక మాయని మచ్చ అన్నారు. దానిగురించి

"మధురశ్రీ"

అమరజీవి నిరవధికదీక్షకు దిగటారు. రాజ్యాంగ చట్టంలోని 17వ నిబంధన ప్రకారం ఈ అంటరానితనం రూపుమాసిపోయింది రాజ్యాంగ చట్టంలో 17వ నిబంధనలో ఈ విధంగా ఉంది; "అంటరానితనం రూపుమాసిపోయింది. దానివలన వివిధమైన ఆచరణ అయినా నిషేధించబడింది ఈ అంటరానితనం ఆచరించటం వల్ల ఏర్పడిన వివిధమైన ఇబ్బందిఅయినా చట్టప్రకారం శిక్షార్హమైనదిగా పరిగణించబడుతుంది"

అస్పృశ్యతా నివారణం గాంధీజీ నిర్మాణ కార్యక్రమంలో ప్రధానమైనది ఈ విషయాన్ని రాజ్యాంగ చట్టంలో రూపొందించటంలో గాంధీజీ తత్వప్రభావం రాజ్యాంగ చట్టంపై ఉందన్న విషయాన్ని విస్మరించలేము. రాజ్యాంగంలో ఈ నిబంధనవల్ల యుగయుగాలుగా సంఘంనుంచి బహిష్కృతులై నలితులుగా భ్రష్టులుగా వెనుకబడిఉన్న హరిజన పోరుకులకు ఒక పవిత్ర స్థానం త్రవ్వు నాక్కును ప్రసాదించినట్లు అయింది.

గాంధీజీ ప్రజలలో ఒకరు. వారినుంచే

(మిగతా 4వ పేజీలో)

"బావా"

మరదలు వ్రాసిన నోట్సును దిద్దుతున్న విజయకుమార్ కోపంగా పళ్ళతో "ఇదిగో! నీ కెన్ని సార్లు చెప్పాను? చదువు చెబుతూన్నప్పుడు అలా పిలవద్దని . ఊ! ఏమిటో చెప్పు" అన్నాడు మళ్ళా నోట్సు వంక చూస్తూ "బావా" అంటూ ముద్దుగా పిలిచిన మరదలు పిల్ల రాజ్యలక్ష్మితో "ఉహు! ఇలా పిలవాలేమిటి? ఏమో బాబూ ఎవర్నో పిలాయి వా ళ్ళను పిలిచినట్లు "మాస్టారూ! మాస్టారూ! "అనటం నాకేం బాగోదు. చక్కగా మనస్సైన వాళ్ళు అందంగా "బావా" అని పిలుస్తూంటే కమదు కుంటావేం. నేను మాత్రం "బావా" అనే పిలుస్తాను. ఆ తర్వాత నీ యిష్టం." అది రాజ్యలక్ష్మి కళ్ళతోనే బావను ఉడిస్తూ.

"అలా పిలిస్తే తంతాను!" విజయకుమార్ ఉక్రోషంగా అన్నాడు. అంతకాదు ఇంకా నేను నీకు చదువు చెప్పేది లేదు నువ్వు చదువుకునేది లేదు అంటే అంటూ చేతిలోని నోట్సు మరదలివలో పడేసి వెళ్ళాడు విజయకుమార్ చిరాకుతో పళ్ళతో

"మాస్టారూ! మాస్టారూ" అంటూ పిలిచింది రాజ్యలక్ష్మి కంగారుగా, లేచి పోతూన్న బావగారి చెయ్యి పట్టుకుని లాగుతూ.

విజయకుమార్ ఆగాడు "ఆ! అలా దారికిరా! అంటూ మళ్ళా పోఫాలో కూలబడి "ఊ! ఇప్పుడు చెప్పు అంటూ మరదలి వళ్ళోని నోట్సును అందుకున్నాడు.

"ఏమీలేదు బావా!" అనిబాలిక్కరుచుకుని "ఏమీలేదు మాస్టారు!" అంటూ దీర్ఘంగా నోట్సును పరిశీలిస్తున్న బావగారిని చూచిఉగిరోయి "అదిగో! వినటం లేదు" అంది మూతిముడుకుచుకుంటూ, రాజ్యలక్ష్మి బావగారివంక ఓరగా చూస్తూ

విజయకుమార్ తలెత్తి "అబ్బల్ల! నన్ను చంపక త్వరగాచెప్పు! నీచదువు

వైజ్ఞ

రాగవతి మరదలు

వి. విజయకుమార్

అని "విజయ్" అని పిలుస్తూంటే నాకేం బాగాలేదు!

"అందుకని!" అన్నాడు విజయకుమార్ చిరచిరగా మరదలిమాటలు విటూ.

"అందుకని...మనం చలాగా పెళ్ళి చేసుకుంటున్నాముకదా నా పేరు రాజ్యలక్ష్మికదూ. నా పేరులోని ముందరి రెండక్షరాలు "రాజ" మీకిచ్చేస్తాను! మీ పేరులోని ముందర మూడక్షరాలు నాకిచ్చేసేయండి అప్పుడు ఎంచక్కా మీరు "రాజకుమార్" నేను "విజయలక్ష్మి"-అంటూ అనింది రాజ్యలక్ష్మి విజయకుమార్‌కు పట్టు మండిపోయింది "నా పేరెలావుంటే నీకేం. మా అమ్మానాన్న పెట్టిన పేరు మార్చటానికి నువ్వెవరంట!" అన్నాడు కోపంగా.

"అదేమిటి బావా! ... సారి ... మాస్టారూ! నేనెవ్వరిని అని అడుగుతారేమిటి. నేనెవ్వరన్నని "నా పెళ్ళాం" అంటూ అందరితోనూ చెప్పుకు తిరుగుతున్నాను. ఆమాత్రం నేనుచెప్పకూడదా? మీరు వినకూడదా? మీరు మాత్రం పేరు మార్చుకోవలసినదే" అంది రాజ్యలక్ష్మి వెటకారంగా.

"ఏమంటేమిటి నువ్వు నా పెళ్ళాం అంటూ అందరితోనూ చెప్పుకు తిరుగుతున్నావా!" కోపంగా అరచాడు విజయకుమార్.

"అదేమి బాకు తెలియదు! మీరు మాత్రం పేరు మార్చేశారుకదే" అంటూ పుస్తకాలన్నీ బావగారి వళ్ళో పడేసి లేచిపోయింది. చిరుకోపంతో.

విజయకుమార్‌కు మతి పోయింది "నీకు పిచ్చేమయినా ఎట్టిందా రాజా! నా పేరు మార్చుకోవటం ఏమిటి! నీకు పుణ్యాం వుంటుంది. ముందు చదువుకో! ఆ తరువాత తిరగ్గా మనం పోతాడుకుందాముగా" అంటూ చేయిపట్టుకుని మరదల్ని అపి ప్రతిమిలాడాడు విజయకుమార్.

"ఊహుం!" తల అడ్డంగా తిప్పింది రాజ్యలక్ష్మి. "ముందు పేరు మార్చటానికి ఒప్పుకోవాలి. ఆ తరువాతే చదువు అంతే" అంది చిలిపిగాబావగారి వంక చూస్తూ రాజ్యలక్ష్మి. అందిగ్గా వస్తలో పడ్డాడు విజయకుమార్. "అలా నేలే "విజయలక్ష్మి" ముందుకూర్చో "అంటూ పుస్తకాలు అందించాడు రాజ్యలక్ష్మికి.

రాజ్యలక్ష్మి విజయగర్వంతో సోఫాలో కూర్చుంది బావగారి వంక చిలిపిగాచూస్తూ. ఆమెకళ్ళల్లోకిచూస్తూ అలాగే వుండిపోయాడు విజయకుమార్ ఉన్నట్టుండి "మాస్టారూ!" అంది రాజ్యలక్ష్మి బావగార్ని పోరకిరటచూస్తూనే.

ఆమె చూపులున్నుంచితప్పించుకుంటూ "మళ్ళా ఏమిటి ?" అన్నాడు విజయకుమార్ ఇబ్బందిగా రాజ్యలక్ష్మి అల్లరిగా నవ్వుతూ "మిమ్మల్ని... ... మిమ్మల్ని" అంటూ దిగిపోయింది "బాకు నిగేమ్తుంది బాబూ" అంటూ "నీ సిగ్గు బంగారంకానూ! ఇంతలో సిగ్గేమిటి ? నన్నుచంపక త్వరగాచెప్పు! ఇలాఅయితే ఈ రేపవత్సరం పరీక్షకున్నే" అన్నాడు విజయకుమార్ జాలిగా మరదలివంక చూస్తూ.

"అయితేచెప్పేస్తున్నాను. మిమ్మల్ని ఒక్కటంటే ఒక్కసారి కొత్త పేరు పెట్టి పిలవాలనివుంది" అంది గబుక్కున

"ఇదేమిటే! ఈ రోజునన్ను ప్రతిక్షణియ్యవా ?" అంటూ గోలపెట్టాడు విజయకుమార్.

"అదేమిటి బావా...సారి..... మాస్టారూ ? అలాగంటారు? మీరుతేళ్ళ నేను మాత్రం మనగలవా? మీనీడే బాగోట !" అంది రాజ్యలక్ష్మి అల్లరిగా నవ్వుతూ. "ఏమిటబ్బా అల్లా పోట్లాడుకుంటున్నారు" అంటూ వచ్చింది అన్నపూర్ణమ్మ వంటింట్లోంచి. విజయకుమార్‌కు ధైర్యంవచ్చింది. "దీనికి నా పేరు బాగాలేదట! నేనూ అదిపేర్లు మార్చుకోవాలిట! నన్ను 'రాజకుమార్' అని పిలుస్తుందిట! తనని 'విజయలక్ష్మి' అంటూపిలవాలిట! ఇదెక్కడయినా వుందా అత్తా!" అంటూఫిర్యాదు చేశాడు.

గబుక్కున రాజ్యలక్ష్మి అందుకుంది. "అది కాదే అమ్మా! అయన అడపేరు ఏమిటాగుది చెప్పు?" "ఆ! వాది అడపేరా?" ఉరిమాడు విజయకుమార్. రాజ్యలక్ష్మి చిన్నగా నవ్వేసి "నువ్వు ఆరోజున మన పనిమనిషి విజయలక్ష్మిని పిలిచావా "విజయా" అంటూ ఈయన గదిలోంచి పరిగెత్తుకురాలేదూ అన్నపూర్ణమ్మ నవ్వాపుకుంది అల్లుడ్ని చూచి అందుకే "రాజకుమార్" అని మార్చుకుంటే బాగుంటుందని చెప్పాను! ఆదేం క్రొత్తగా ఎత్తుకు రావక్కర లేదుగా? నా మొదటి అతరాలు ఇచ్చేస్తానన్నాను తన ముందరి అతరాలు నాకు ఇవ్వమన్నాను. అంతా తన మంచి కోసమే కదటే! ఆ మాత్రం నేను ఇవ్వకూడదా? తను ఇవ్వకూడదా? ఇందులో తప్పేముంది? నువ్వే చెప్పవే అమ్మా! "అంది రాజ్యలక్ష్మి బావగార్ని పుడికిస్తున్నట్టుగా చూస్తూ విజయకుమార్ కంగారుగా అత్తవైపు చూశాడు. అన్నపూర్ణమ్మ ముసిముసిగా నవ్వుతూ "అదేరో ఆ పాఠాలు పూర్తయిన తర్వాత మీరే తేల్చుకోండి. నాకు అవతల లోకెడంత పనివుంది. ఇప్పట్నుంచే పడటంలేదు. రేపు పెళ్ళయితే .అలా సంపాగం చేస్తారట్రా "అంటూ వెళ్ళిపోయింది అన్నపూర్ణమ్మ "మాబావా? అత్తయ్యకూడా మనం పోట్లాడుకుంటున్నామ టూంది!" అన్నాడు విజయకుమార్ ఏదో తప్పు చేసినట్లు!

అశ్చర్యంగా బావగారివంక చూస్తూ "ఇది పోట్లాటా ? అమ్మో కేమి తెలుసు? ఇప్పుడు బావా మరదళ్ళం అప్పుడు భార్యాభర్తలం కదూ?" అంది మెల్లగా రాజ్యలక్ష్మి అందంగా చూస్తూ

విజయకుమార్‌కు ముచ్చటేసింది మెల్లగా అమె గడ్డం పట్టుకుని తన మీదకు లాక్కోబోయాడు. "మాస్టారూ! పారం!" అంటూ ఇద్దరికీ మధ్య గడుక్కిన పుస్తకం అడ్డంపెట్టింది బావగారి చేతుల్లోంచి తన చేతల్ని తప్పించి చిలిపిగా చూస్తూ రాజ్యలక్ష్మి.

* * *

అనుకున్నదేమిటంటే రాజ్యలక్ష్మి విజయకుమార్‌లు మెసత్త మనమామ బిడ్డలు రాజ్యలక్ష్మిని కడుపులో ఉన్నప్పుడే విజయకుమార్ బావగారు ప్రసాదరావుగారు ఓళుభోదయాన నువ్వు మామిడిపండులాంటి కూతుర్ని కనమంటూ" దీవించి తనచేతిలోని మిఠాయిపొట్లం చేతులు అన్నపూర్ణ చేతిలో పెట్టారు "అదేమిటిబావా? తొలిసారిగా అడపిల్లను కనమంటావు? దాని కేం అది అన్న కనమన్నాడు కదా యని కంటుంది. ఆ తరువాత తిప్పలు వాని" అంటూ గోలపెట్టాడు అన్నపూర్ణభర్త రాజ్యలక్ష్మికి బాలోయే ఉండ్రి వెంకటరమణ

"ఆ దెంగ అవసరంలేదు బావా నీ లక్ష్మి బా ఇంటికోడలు నిజా! ఇంక నిశ్చింతగావుండు" అంటూ అభయమిచ్చారు ప్రసాదరావుగారు. రాజ్యలక్ష్మిని ఉయ్యాలలోవేసినప్పుడు పువ్వులా ఊగ ఇస్తూ "బాలోదలికి బామొదటి బహుమతి" అన్నారు ప్రసాదరావుగారు. "తథాస్తు" అన్నారు. బంధుజనం సంతోషంతో

అవాటి ఉయ్యాలలోని పాపాయి ఈవాటి పోఫాలోని అమ్మాయి గుండ్రటి ముఖంతో చక్కటిరూపుతో అమాయకంగా వుండే కళ్ళతో బావను ఉడిపిచేముగ్ధ. ఆ ప్రసాదరావుగారి పుత్రరత్నమే ఈ మరదలి బావ విజయకుమార్ ఆతను ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటులో పని చేస్తున్నాడు రెండు సంవత్సరాలమండి. ఏలూరులో పనిచేస్తూన్న విజయకుమార్‌కు "రాజ్యలక్ష్మితో నీవివాహం నిశ్చయించామంటూ" విజయవాడలోని తండ్రిదగ్గరనుంచి "హైదరాబాదుకు ట్రాన్స్ఫర్ చేశామంటూ" పై అధికారులమంచి ఒక్కరోజే వచ్చాయి ఉత్తరాలు. హైదరాబాదును అదులోని మరదలిని ఊహించుకుని మురిసిపోయాడు బావగారు.

హైదరాబాదులో అడుగుపెట్టినవాడే వెంకటరమణ తనకూతురు రాజ్యలక్ష్మిని చూపిస్తూ "ఈ సంవత్సరం నీ మరదలు పరీక్ష పాసవుతేనే మీ పెళ్లి లేదా ఈ సంవత్సరం జరిగేదే లేదు. ఎలా తిర్చి దిద్దుతావో, లేక మన్నే పరీక్షకూర్చాస్తావో" అంటూ అమెను అప్పగించాడు అలుడికి (పూర్తిగా వాదనుకోండి) రాజ్యలక్ష్మి మొదటిరోజు ఓరచూపులతోనే బావకు కట్టేసింది. విజయకుమార్‌కు అమె చూపుల్నుంచి తప్పించుకుని చదువును చెప్పటానికి బారం రోజులు పట్టింది. కాని, రాజ్యలక్ష్మి బావగారు పాఠం మొదలుపెట్టే సమయానికి ఆడక్కుం

(మిగతా 4వ పేజీలో)

కథానిక



చుండు

షాంపూగా ఉపయోగించినట్లో నికో సబ్బు చుండు రాకుండా రక్షణ నిస్తుంది. మరియు నికో సబ్బు శుద్ధ కాని స్నానము లేస్తేశరీర దుర్గంధము లేకుండా పోతుంది.

నికో

క్రిమిసంహారక సబ్బు

పార్క్-డేవిస్ తయారీ

RAS 03146

జూపిటర్

రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్

1-7-878, బాకారం హైదరాబాద్
ఫ్యాక్టరీ సి 28 నవశక్తినగర్
(పోస్టు, 36[illegible] — [illegible])

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైనా మీ కెట్టి కారణము వల్ల నైనా స్త్రీపురుష సంబంధము లైన పుడ్ల రోగములు వచ్చిన యెడల 45 సంవత్సరముల అనుభవము, పరిశోధనము గల డాక్టర్ (GOVT. REGD.) గారిని సంప్రదించండి. కొత్త యౌవ్వనము, పుష్టిని పొందగలరు. మీకెట్టి సంశోధము అవసరము లేదు. కొన్నిమందులతోపాటు విద్యుత్ యంత్రములతో గూడా చికిత్స అందుబాటులో ఉన్నవి. చికిత్స విషయములు రహస్యముగా ముంచబడును. సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9.

మేనేజర్:

కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
మొఘల్‌రంజాహి రోడ్,
కోఠీ బస్టాండ్ దగ్గర
హైదరాబాద్
ఫోన్-6-160 హైదరీ గుడా, హైదరాబాద్

అనుభవం నేర్పిన పాఠాలు

(8వ పేజీ తరువాయి)

ప్పుడు ఎలా గడుపుతున్నారు?" "రాత్రిళ్లు శ్రీ బారు ఉంటారు గదా అనే భావం కాలోలు.

"అ పర్వాలేదు. వేవెలాగో టైమ్ పాస్ చేసుకోగలను" నంభావణ పెంచటం యిష్టంలేక క్లుప్తంగా జవాబుచెప్పింది.

"మీరు కథలూ నవలలూ చదువుతారా? అవి. చలం, విశ్వనాథ కథలు ఎవ్వరైనా చదివారా?"

"కథలూ నవలలూ చదువుతాను కాని అతి. చలంగారి రచనలెప్పుడూ గనవలేదు."

"పోని సినిమాలు చూస్తారా? అబ్బ మా శ్రీమతి మాత్రం అగసినిమాలు చూస్తుంది..... వచ్చిన ప్రతి కెత్త సినిమా కెళ్తుంటుంది."

శరత్ ప్రియా దేవి తప్పనిసరిగా చిన్నగా నవ్వింది.

"పరేవస్తాను....."అంటూ లేచబోయిన శ్రీ కాంత్‌ను, కాఫీకోసం కూర్చోమని అడుగుదామా వద్దా అని ఆలోచనలోపడ్డ శరత్ ప్రియా దేవి, అతని ప్రవర్తనవదనం, మాటలలో మర్యాద "చూసి కూర్చోండి కాఫీ తాగి వెళ్దురుగాని" అంది అనవసరంగా అందర్నీ అనుమానించటం తెలివితక్కువ తనుకుటూ!

"పర్వాలేదు ..... ఈ పూటకి వచ్చినప్పుడు త్రాగుతాను. ఏమీ అనుకోకండి....." అని శలవు తీసుకున్నాడు శ్రీ కాంత్.....ఆ వ్యక్తిలోని మర్యాదను మంచితనాన్ని మనస్సులోనే ప్రశంసించకుండా వుండలేక పోయింది శరత్ ప్రియా దేవి. అతను కనబరిచిన సంస్కారం, తన నమ్మకాలను సడలించేదిగా వున్నది.

సాయంత్రమైంది. గోపాలబాబు ఇంటికివస్తూ అన్నాడు: "శరత్! అభినందనలు. మధ్యాహ్నం శ్రీ కాంత్‌ను కాస్త పలుకరించి. చాలా మర్యాదగా చేశావుట.....నా గౌరవం నిలిపావు... నీ సంస్కారాన్ని. నిన్ను చాలామెచ్చుకున్నాడు శ్రీకాంత్ !"

ఆమె సమాధానంగా నవ్వింది.

రోజులు గడుస్తున్నాయి. గోపాలబాబు వున్నప్పుడూ: లేనప్పుడూ శ్రీకాంత్ రావటం. ఏదో కాసేపు మాట్లాడి వెళ్ళటం జరుగుతుంది..... శ్రీకాంతం చెళరత్ ప్రియా దేవికిగతంలో వున్న భయం పోయింది.

ఒకనాడు గోపాలబాబు అన్నాడు "శరత్ శ్రీకాంత్‌ను అనవసరంగా అనుమానించాను. కాని అతనెంత సహృదయుడో చూశావా? అలా సమాజంలో అంతా కలసి మెలసి 'పోషల్'గా వుండటమే మన జాగరికతకు చిహ్నం... అప్పుడే మన తదుపులకు పరిణామం" అనుపనిపించింది శరత్ ప్రియా దేవికి.

"శరత్, చెప్పటం మర్చిపోయాను... రేపు నేను లోనాయికి క్యాంపు వెళ్తున్నాను...వారం రోజుల్లో వచ్చేస్తాను... ఒక్కదానివి వుండగలవా?"

"అబ్బ! మీకెన్నిసార్లు క్యాంపుకు వెళ్ళలేదు ... నేనెన్నిసార్లు ఒంటరిగా వుంటలేదు! అయినా ప్రతిసారి మీరలా అడగుతుంటారు. అదో పెద్ద గొప్పనా... మీరు... "అంది బుంగమూతి పెడ్తూ" ఆ బుంగమూతిని తన పెదవులతో కప్పివేశాడు గోపాలబాబు.

కిటికీలోంచి జారి, మీద పడ్తున్న 'చల్లని' చల్లని కొండవెన్నెల బాళ్ళపై "వెళ్ళని" భావాలను వెదజల్లింది ఈ భావాలు ప్రసరించిన అనుభూతుల పాలై గూడులో చిక్కుకుపోయారా దంపతులు.

* * *

గోపాలబాబు వెళ్ళి రెండు రోజులయింది. కాని శరత్ ప్రియా దేవికి రెండు యుగాలయినట్లనిపించింది.

"హలో దేవీ!" అంటూ ప్రవేశించాడు శ్రీ కాంత్. ఈ మధ్య పూర్తిగా పిలవకుండా. తన పేరులోని చివర రెండక్షరాలను మాత్రమే శ్రీకాంత్ ఉచ్చరిస్తూంటే, ఎత్తిపొడుగా తోచినా నిరాడంబరతేకాపోయింది శరత్ ప్రియా దేవి.

"రండి...కూర్చోండి..."

"ఏమిటి ఏదో ఆలోచిస్తున్నట్లున్నారు.!" కూర్చుంటూ అన్నాడు శ్రీకాంత్,

"ఏమీ లేదు. అయిన వెళ్ళిన దగ్గర్నుంచి ఏమి తోచటంలేదు "

"అందుకే నేకొచ్చాను ... కాసేపు ఇద్దరికీ కాలక్షేపమేకదా?"

"అయితే ఆఫీసుకు శెలవు పెట్టాలా?" ఆశ్చర్యంగా అడిగింది ఆమె.

"మీ కోసం ఆ మాత్రం చేయకూడదూ? చేయలేవా?" కళ్ళు తడుపుతూ తిప్పుతూ ప్రశ్నించాడు శ్రీకాంత్. ఆమెకు, ఏమిజవాబుచెప్పాలో తోచలేదు.

శ్రీకాంత్ అన్నాడు... "ఊరికే కాలాన్నాశెలవు పెట్టాను."

"మీ శ్రీమతి ఈ మధ్య కనిపించటం లేదేమండీ!"

"వుట్టింటికి వెళ్ళింది"

"ఏమన్నా విశేషమా?" అనుకోకుండా అడిగింది. అలా అడిగిన తరువాత పాలుకాక కరుచుకుంది

"అలా టేమీలేదు...ఊరికే వెళ్ళింది ...అంతే!" అని నోటిని మన్నాలాగుట్టి ఒక చిన్న వాడిచూపు విసిరాడు ఆమె వైపు.

ఆమె, ఆ దృష్టిని తప్పించుకునేందుకు పేపర్లో తలదూర్చింది... అన్ని కబుర్లూ పేపర్లో చెప్పుంటే ఇంకా పేపర్లో ఏమో టాయ్!" అంటూ తనవుగా పేపర్ లాక్కున్నాడు శ్రీకాంత్ ఊహించని ఈ చర్యకు శరత్ ప్రియా దేవి నివ్వెరపోయినా ఆ నివ్వెరపాటుని ప్రకటించలేదు.

"ఏమండీ ఇంటికి వచ్చిన అతిథులకు కనీసం కాఫీ అయినా ఇవ్వరా!"

"మీరు అతిథులుకారు ... నేను మిమల్ని ఆహ్వానించలేదు." అంది చురుగ్గా తగులుతుందేమోనని, తమాషాగా అంటున్నట్లుగానే!

"పోనీ అభ్యాగతుడిని అనుకోండి... 'అభ్యాగతిః స్వయంవిష్టుః' అన్నారు. పోనీ ఆ విధంగా చూసినా కాఫీ ఇవ్వాలే!"

"ఎలాగూ అడిగి తీసికుంటారుకదా అని ఇవ్వలేదు" అంది.

"అయితే కావలసినవన్నీ అడిగి తీసికోవల్సా!"

ఆ మాటలు వినిపించుకోకుండానే కాఫీకోసం లోపలికి వెళ్ళింది. కాఫీ తయారు చేసుకొని తీసుకవచ్చింది.

కాఫీ అందుకుంటూ, తగిలితగలనట్లు ఆమె వేళ్ళని స్పృశించటానికి యత్నిస్తుంటే నేర్పుగా తప్పుకుంది శరత్ ప్రియా దేవి. శ్రీకాంత్ ఎప్పుడు వెళ్ళుతాడా అని ఎదురుచూస్తున్న శరత్ ప్రియా దేవి. అతను వెళ్ళటానికి లేచినప్పుడు, మనస్సులోనే వేయి దండాలు పెట్టుకుంది.

ఆ రోజుకి ప్రత్యేకమైన విశేషాలు లేవు

* * *

మళ్ళీ శ్రీకాంత్ వచ్చాడుమర్నాడు. వెంటనేలేచి మంచంపై పడుకుంది శరత్ ప్రియా దేవి ఒంట్లో బాగులేదని అలా శ్రీ కాంత్ వెళ్ళిపోతాడేమో అని.

"అరే...మీకు జ్వరమా! వాకు హోమియో వైద్యము తెలుసు. రెండు పిల్స్‌లో మీ జ్వరం నయంచేస్తాను." అంటూ రెయ్యి అందుకోబోయిన శ్రీకాంత్‌కుదూరంగాజరుగుతూ "వద్దా లేదు అదే పోతుంది" అంది.

"అదేమిటి అలా యీసడించుకుంటున్నారు ఈ రోజు...మీకు జ్వరంగావుంటే నేను భరించగలనా ... వాకు మాత్రం బాధగా వుండదూ.!"

"ఏమి లేదు నేను బాగానే వున్నాను ... ఊరికే అలా అన్నాను" అంది.

అయితే వాతో తోక కేళాలన్న మాట."

"ఉండండి కుంపట్లో నిప్పులు అర్పటం మరచిపోయాను." అంటూ లోనికి వెళ్ళింది; అక్కడిమంచి తప్పుకోవాలని ...శ్రీకాంత్ ఆమెను అనుసరించాడు".

"దేనికి నీవు నన్ను అర్థం చేసుకోవటం లేదు. నీవు లేనిదే క్షణం వుండలేను. నీ సౌందర్యరూపం నా హృదయంలో పీటలు వేసుక్కూర్చుంది. నీవు కరుణించకనిదే నేను జీవించలేను."

"శ్రీ...కాంత్" గట్టిగా అరచింది "ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా?" కుంపట్లో వూదే నిప్పులకన్న ఎర్రగా వున్నాయి ఆమె కళ్ళు...

"తెలుసు...నా ప్రియురాలితో... నా ప్రణయసామ్రాజ్యాధి దేవతతో.!"

"పోర్కుయ్"

"నీవు కారణాన్న నేను సహించలేను ...బలవంతానైనా నా కోరికల కోరూపం కల్పిస్తాను."

"శ్రీకాంత్... నీచుడా ... ఇంతకి ద్రోహివా?"

"ఏమైనా అనుకో! నిన్నిప్పుడు ఎవరూ రక్షించలేరు" అంటూ మీద కొస్తున్న శ్రీకాంత్‌ను బలంగా తోసింది...మళ్ళా లేవలోకుంటే కుంపటిలోని నిప్పుల మీద త్రోసి పైకుటుపరుగెత్తింది.యిరుగుపొరుగులమీదికి వచ్చాడానికి.

ఇంతలోనే అక్కడక్కడ కాలిన ఒంటితో, దొడ్డి దారిన పరుగెత్తుకు పోయాడు శ్రీ కాంత్!

ఇరుగుపొరుగువారొచ్చారు. ఏమి జేమిజేమిటంటూ! ఏమి చెప్పాలో తోచలేదు శరత్ ప్రియా దేవికి.....

అసలు సంగతి చెప్తే అల్లరికటకటకప్పిన్న ఏమీ ప్రయోజనంలేదు ... అందుకని గదిలో చీకట్లో కాడుతగిలితే పాముకరిచాను ... తమించండి ..."

"అమాయకురాలు తావం" అంటూ చెళ్ళారు కాళ్ళంకా. మనస్సులా వికలమైపోయింది....వీడుకు... అల్పబుద్ధి పోనిచ్చాడుకాదు ...ఇంతలో పోస్టుమాన్ ఉత్తరం అందించాడు.

భర్తమంచి వచ్చించాకవరు. చించి తదవకారంభించింది శరత్ ప్రియా దేవి.

నా హృదయంలో నివసించే శరత్!

పెద్ద ఉత్తరం వ్రాస్తున్నాను ... ఓపిగ్గా చదువుతావుకదూ! ఈ ఉత్తరంలోని విషయాలు నీకు చాలా ఆశ్చర్యం కలిగిస్తాయి. నేనిక్కడకు లాగానే ఒక హోటల్లో సరళా దేవి...ఆదే శ్రీకాంత్ భార్య కనిపించింది. హోట్లో సిగరెట్‌తో, అసహ్యమైన వస్త్రాలంకరణతో, ఎవడితోవోకలపి, వాడిపై చేతులువేసి, దగ్గరగా రామకుంటూ నడుస్తూ పొజాత్కరించింది. ఆశ్చర్యపోయాను. సరళాదేవి అవునా కాదా అనుకొని దృఢపరచుకుంటామని పలుకరించాను. ఆమె విష దేవింది...ప్రక్కన్న వ్యక్తిని "కం...టుమారో ప్లీజ్! నిజయ....డోంట్ థింక్ అదర్ సైడ్" అని [illegible] చిది వానకుతముల్లోనే, అన్నాడు గోపాలబాబు.

రాజ్యాంగంపై గాంధీజీ తత్వ ప్రభావం

ఆయన పైకివచ్చారు. ప్రజలమధ్య తిరిగారు. ప్రజలే ఆయన హృదయం ప్రజలకు ఆయన హృదయం. భారతదేశ సంస్కృతి ఇంకా గ్రామాలలోనే మిగిలి ఉందని ఆయన విశ్వాసం. గ్రామీణ జీవన అభ్యుదయానికి పంచాయతీరాజ్య నిర్మాణం మూలం కావాలని ఆయన ఆశయం. గ్రామాలలో సమస్యలు గ్రామాలలో పరిష్కారం కావాలని ఆయన కోరిక. ఆయన పరిపాలనా కేంద్రీకరణను వ్యతిరేకించారు. పరిపాలన వికేంద్రీకరణ జరగాలన్నారు. "కేంద్రంలో కూర్చున్న ఇరవై మంది నిజమైన ప్రజాస్వామ్యాన్ని రూపొందించలేరు. గ్రామాలలోని ప్రతి వ్యక్తీ ఈ రూపకల్పనలో భాగస్వాములు కావాలి భారతదేశ స్వాతంత్ర్యం పునాదినుంచి ప్రారంభం కావాలి. గ్రామ పంచాయతీలు సంపూర్ణ అధికారాలు కలిగిఉన్న రిపబ్లిక్‌లుగా ఉండాలి" పంచాయతీలకు ఎన్ని ఎక్కువ అధికారాలుకంటే ప్రజల స్థితి అంత బాగుంటుంది. కాని వికేంద్రీకరణలో పరిపూర్ణ విశ్వాసం ఉంది. ప్రభుత్వ నిర్మాణానికి అటూ ఉండని సాంఘిక వ్యవస్థను స్థాపించాలని నా విశ్వాసం"అని పూజ్య బాపూజీ 1946 సంవత్సరంలో హరిజన పత్రికలో వ్రాశారు.

రాజ్యాంగ చట్టంలో గాంధీజీ వికేంద్రీకరణ విషయం పేలబుచ్చిన అభిప్రాయ ప్రభావం లేకపోలేదు. రాజ్యాంగ చట్ట ప్రకారం ప్రతిరాష్ట్రం గ్రామపంచాయతీలను ఏర్పాటుచేసి స్థానికప్రభుత్వానికి స్వతంత్ర విభాగాలుగా పనిచేయటానికి అవసరమైన అధికారాలను ఇవ్వాలని చట్టంలో ఉంది.

మద్యపాన నిషేధం విషయంలో కూడా గాంధీజీ ఎంతో కృషిచేశారు మద్యపాన నిషేధం కూడా ఆయన నిర్మాణ కార్యక్రమాలలో ఒకటి. పేద వారిని పరమ దరిద్రులుగానేసి సాంఘికంగా పతనంచేసే ఈ మద్యపానాన్ని నిషేధించాలన్నదే ఆయన ఉద్దేశం. ఈ విషయంలో ఆయన తనఅభిప్రాయాన్ని ఈ విధంగా వ్యక్తపరచారు "స్వాతంత్ర్య భారతావనికి వేకోక గట్టుపేవు నియంతగా నియమించబడిన పక్షంలో నష్టపరిహారం లేకుండా సారా దుకాణాలను మూయించటమే నేను మొదట చేసే పని."

మద్యపాన నిషేధం కూడా శాసన బద్ధమయింది "వైద్యచికిత్స నిమిత్తం తప్ప మత్తును కలిగించే పదార్థాలను, అరోగ్యాన్ని భంగంకలిగించే మందులు వాడకాన్నికూడా రాష్ట్రాలు నిషేధించాలని" రాజ్యాంగంలో ఉన్నది

కుల మత వర్గ వర్ణ వివక్షత లేకుండా పౌరులందరికీ సమాన అవకాశాలు కలగటానికిగాను గాంధీజీ ఎంతో కృషిచేశారు. గర్భదరిద్రులు కూడా భారతదేశాన్ని తన దేశంగా భావించి భాగస్వామ్యత కృషిలో వారు పాల్గొనాలని అలా పాల్గొంటున్నామన్న సంతోషం ప్రజలకు ఉండాలని గాంధీజీ ప్రగాఢ వాంఛ

గాంధీజీ ఒకసారి ఈ విషయాన్నే ఈ విధంగా చెప్పారు: "అందరినీ సమాన స్థాయికి తీసుకొని రావాలనుకొంటున్నాను. ఇన్ని యుగాలుగా కష్టించి పనిచేసే కార్మికులు విడవడి కిందిస్థాయికి దిగజారిపోయారు. వారే కూర్మలు. అంటే వారు తక్కువజాతివారని అర్థం చెప్పబడింది. రైతులిద్దరూ అధ్యాపకులిద్దరూ చేతగాని బిడ్డలూ ఏ విధమైన భేదం చూపటానికి నేను ఒప్పుకోను"

రాజ్యాంగ చట్టంలో ప్రాథమిక హక్కుల పరికరము మానవ హక్కులకు ఒక మాతృకాధ్యాయాన్ని సృష్టించింది దానివల్ల గాంధీజీ ఆశించిన ఆశయాలు వెరవెరటానికి ఒకఅవకాశం కలిగింది భారతదేశం మత సామరస్యం గల దేశం. ఈ దేశంలో మత విభేదాలకు తావులేదు రాజ్యాంగ చట్టంలో ఒక నిబంధన ప్రకారం ప్రతి పౌరునికీ మత స్వాతంత్ర్యం. ఆరాధన స్వాతంత్ర్యం కూడా ఇవ్వబడినాయి. పౌరులందరూ ఎవరి మతాన్ని వారు ప్రచారం చేసుకొనటానికి. వారికిష్టమైనమతాన్ని స్వీకరించటానికి స్వాతంత్ర్యం ఉంది దానితోపాటు చట్టంలోని 29 30 నిబంధనల ప్రకారం అల్పసంఖ్యాకవర్గ హక్కులకు సంరక్షణ ఉంది. ఈ నిబంధనవల్ల భారతదేశంలో ఉన్నప్రతిపౌరున్ని హక్కులకు రక్షణ కల్పించబడినట్లు అయింది, పౌరులు ఏ రాష్ట్రంలో పుట్టినా కుల, మత, వర్గ వర్ణ వివక్షత లేకుండా ప్రభుత్వం అందరికీ సమానరక్షణఇస్తేలా రాజ్యాంగచట్టం హామీ ఇస్తుంది.

దానం సౌకర్యాలు, త్యాగం, సేవ మొదలైన మహత్తర ఆదర్శాలకు గాంధీజీ ఒక ప్రతిరూపం. కర్షకుని కార్మికుని భావప్రకటనకు, అభివృద్ధికి పూర్తి అవకాశం ఇచ్చే "సామాజిక వ్యవస్థ"కి భారతదేశం కృషిచేయాలని అయన మనోభావాలు. ఈ ఆశయసిద్ధికోసం భారతదేశం కృషిచేస్తున్న ఈ సమయంలో పూజ్య బాపూజీ లేకపోవటం మన దురదృష్టం. ఆయన ఆదర్శాల సాధనకోసం కృషిచేయటం ఆయనకు ఆరాధించినట్లే. ఆయన ఆశించిన సామాజిక వ్యవస్థ అయిన మాటలో "సోషలిజం అనే మాట చాలా అందమైంది. వాకు తెలుసున్నంతవరకు సామాజిక వాదంలో కష్టులందరూ సమానులే ఒకరు ఎక్కువ. ఒకరు తక్కువవారుండు. సామాజిక వాదంలో రాజు రైతూ, ధనికుడూ దరిద్రుడూ, యజమాని కార్మికుడూ అందరూసమానులే. ఈ సామాజికవ్యవస్థ సృష్టికలా పరిశుద్ధమయింది కాబట్టి దానిని సాధించాలంటే సృష్టికలాంటి నిరపరాధమయిన విధానాలు కావాలి"

బాపూజీ ఆశించిన సామాజిక వ్యవస్థకై భారతదేశం కృషిచేస్తున్నది

గ్రామాలకు నిలయమైన భారతావనిలో జనాభాలో నూటికి 75 మందికి పైగా వ్యవసాయం దారులని గాంధీజీ గహించారు భారత గ్రామీణ సంస్కృతిని ఇకలింపు చేసుకొని పరిపరంలో క్షీణింపచేసుకొన్న భారతీయుడు గాంధీజీ. భారత దేశానికి కావలసిన దేమిటో గాంధీజీ తెలుసుకొన్నారు భారత దేశం సంస్కృతితో ముడిగా అభివృద్ధి చెందాలంటే గ్రామాలు ఆర్థిక ప్రగతిసాధించాలని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామీణుల అవసరాలను అంటే భూమిని సాగుచేయటానికి కావలసిన అవసరాల అన్నిటినీ అందివ్వాలి పశువులను సంరక్షించాలి రైతే భారతదేశానికి వెన్నెముక అని మరువకూడదు. రైతు జీవితంలో మన గ్రామీణ భారత ఆర్థిక వ్యవస్థ పెనవేసుకొని ఉంది. రైతుకు కావలసిన పన్నీ మనం ఇవ్వ మనకు కావలసిన జీవితావసర వస్తువులను మనకు రైతు ఇస్తాడని గాంధీజీ అభిప్రాయపడ్డారు

"మనకి శాస్త్రీయ పద్ధతులపై వ్యవసాయాన్ని పశువులను పెంపొందించటానికి ప్రభుత్వం కృషిచేయాలి. ముఖ్యంగా ఉత్తమ జాతి పశువులను కాపాడటానికి వాటి జాతి పశువులను అభివృద్ధి పరచటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి పశువులు దూడలను పాలు ఇచ్చే పట్టపోయే పశువుల వధను నిషేధించటానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి" అని రాజ్యాంగ చట్టంలో 48వ నిబంధనలో ఉంది గాంధీజీకి రైతుల పట్ల ఉన్న శ్రద్ధ అంతా. దేశ ఆర్థిక ప్రగతికి రైతులకు కృషికి దోహదం చేయవలసిన విషయం రాజ్యాంగ చట్టంలో ప్రవేశ పెట్టడంతో గాంధీజీ తత్వ ప్రభావం రాజ్యాంగ చట్టంపై ఉన్నదని చెప్పవచ్చును

ముఖ్య సిద్ధాంతాలలో 39వ నిబంధన ప్రకారం పౌరులందరికీ (స్త్రీలకుకాని పురుషులకు కాని) జీవనార్థికి కల్పించటమే ప్రభుత్వం విధి. పనిచేసే హక్కు, చదువుకొనే హక్కు నిరుద్యోగ విషయంలో ముగిలితనంలో, రోగగ్రస్థులైనవులు ప్రభుత్వ సహాయం పొందే హక్కు. పోషణ అహార స్థాయి పెంచే అవకాశం చేసిన పనికి కనీసవేతనం. పిల్లలకు నిర్బంధ ఉచిత విద్య. జీవన ప్రమాణం పెంచటం ప్రజారోగ్య విషయంలో చర్యలు తీసుకొనే విషయాలు వివిధ నిబంధనలలో 16వ్వాయి

సమాజంలో ఉన్న బలహీన వర్గాలకు అంటే హరిజన, గిరిజన జాతులకు విద్య ఆర్థిక సౌకర్యాలు కలిగించే విషయంలో రాజ్యాంగ చట్టంలో ప్రత్యేక పరతులు వున్నాయి సాంఘిక అన్యాయాలకు బలికాకుండా వారికి భద్రత ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రాజ్యాంగ చట్టంలో వివరించబడింది

హరిజన గిరిజన జాతుల ప్రయోజనాలను సంరక్షిస్తే వారి సత్వరాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని రాజ్యాంగ చట్టంలో ఐదు అరు విభాగాలలో 330 నుంచి 342 నిబంధనలలో ఉన్నది. సాంఘిక ఆర్థిక రాజకీయ వ్యాయం. వాక్స్వాతంత్ర్యం భావ స్వాతంత్ర్యం. మత స్వాతంత్ర్యం, ఆరాధనా స్వాతంత్ర్యం వీటికి సమాన అవకాశం. హామీ కలగచేయటమే రాజ్యాంగ చట్టం ఉపోద్ఘాతంలో వివరించిన సిద్ధాంతాలు.

1931వ సంవత్సరంలో గాంధీజీ మహిళల గురించి ఇలా అన్నారు: "భారత దేశంలో నివసించే ప్రతిపౌరిని పోషక పౌరిలా చూడాలి. మహిళలు అబలలు వారు. వారు పురుషులకు అర్ధాంగులు. వారికంటే ఉత్తములు తాపాటికి భూదాన్యాగానికి, విశ్వాసానికి, జ్ఞానానికి, అణకువకు లోలోన వారికు వారు ప్రతిరూపం. విజ్ఞానం ఉందని విర్రవీగే పురుషుని అహంభావం కంటే మహిళ అంతర్జ్ఞానమే సత్యమయిందని రుజువయింది.

మన రాజ్యాంగ చట్టంలో 39వ నిబంధనలో స్త్రీ పురుషులకు సమాన హక్కులు ఇవ్వబడినాయి

గాంధీజీ భావాలు కేవలం జాతీయ పరిహద్దులకే పరిమితం కాలేదు. ఆయన వ్యక్తి పరచిన భావాలు ఆయనకు అంతర్జాతీయ పౌరులుగా ఎంతో గౌరవస్థానం కలిగినాయి. అంతర్జాతీయ సహకారం, సౌభ్రాతృత్వం కావాలన్నారు గాంధీజీ. ప్రశాంత సహజీవన సిద్ధాంతంవల్ల అన్ని దేశాలు ప్రగతిని సాధించవచ్చునని ఆయన విశ్వాసం ఆయన ఒకసారి ఇలా అన్నారు: "ఈనాడు ప్రపంచం కోరేది ఒకరితో ఒకరు పోరాడే ప్రత్యేకమయిన స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన దేశాలుగా కాదు. ఒక దేశం అంతర్జాతీయ దేశంపై పరస్పర ఆధారపడి ఉన్న సంయుక్త సమైక్య రాష్ట్రాలు ఈ భావానికి కూడా మన రాజ్యాంగచట్టంలో చోటులేకుండా పోలేదు. రాజ్యాంగ చట్టంలో 51వ నిబంధనలో గాంధీజీ కోరిన ఈ విధంగా రూపొందినది. అంతర్జాతీయ శాంతి భద్రతలు ప్రోత్సహించటానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. దేశాల మధ్య న్యాయమైన గౌరవ పదమైన సంబంధాలు పెట్టుకోవాలని విదేశ ప్రజలు ఒకరినొకరు కుదుర్చుకొన్న ఒడంబడికలను అంతర్జాతీయ చట్టాన్ని ప్రభుత్వం గౌరవిస్తుంది. అంతర్జాతీయ వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించటానికి ప్రభుత్వం ఉత్సాహపరుస్తుంది "

వీటినిబట్టి చూస్తే గాంధీజీ ఆశయాలను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగ వేత్తలు రాజ్యాంగ చట్టాన్ని తయారు చేసినట్లుగా తోస్తున్నది గాంధీజీ జీవితాంత కాలం దేశంకోసం జీవించారు. పూర్ణ స్వరాజ్యమనే స్వాతంత్ర్య భావాన్ని ప్రజలకుచెప్పి వాటిని సాధించటానికి ప్రజలను తయారు చేశారు, ఆయన సాగించిన పోరాటంవల్ల భౌతిక శక్తికంటే ఆధ్యాత్మిక శక్తే బలమైందని రుజువైంది విశ్వమానవ కల్యాణానికి మంగళగీతికను ఆలపించిన యుగపురుషుడు గాంధీజీ అమరులైయారు. అయినా ఆయన ఆత్మశక్తి ప్రతి భారతీయ హృదయాంతరాళాల్లో ఉండి అవి చాలా వినితమయింది అది భారతీయ ఆధ్యాత్మిక ప్రగతికి దోహదం చేసి తీరుతుంది. అవాదే మానవత్వాన్ని విశ్వాన్ని చైతన్యాన్ని ఇచ్చే శాంతి సందేశాన్ని ప్రసాదించిన 'ఉదయశ్రీ' అయిన మహాత్ముని జీవితం ధన్యమైనట్లు

సమాప్తం

సాంఘిక విప్లవానికి మారుపేరు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్

డాక్టర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14వ తేదీన ఒక పేద మహార్ కుటుంబంలో జన్మించారు. ఆయనజన్మించినది మహారాష్ట్రములో ఆ రోజులలో హరిజనులు పడేపాట్లు భగవంతునికే ఎరుక. ఆ రోజులలో అస్పృశ్యులకు మంచినీటిబావులు, కాలువలు ఎడమామవులవలె వుండేవి. వారిని ఆలయాలకుకూడా రానిచ్చేవారుకారు. హిందువుల దేవాలయాలనుండి, ఉత్సవాలనుండి వారిని దూరంగా వుంచేవారు పోలీసు మిలిటరి సర్వీసులలో వారికి స్థానం వుండేదికాదు. ఆ నిగాని, భూమిగాని లేకపోవడంవలన వీరు అసహ్యకరమైన పాకీపని, తోట్టివాలిచేపనిచేస్తూ వుండేవారు ఉన్నతకులాలకు చెందిన హిందువుల పిల్లలతోపాటు వీరి పిల్లలు కలిసి పాఠశాలలలో చదువుకొనే అవకాశం వుండేదికాదు. ఆఖరికి హరిజన స్త్రీలు ఎటువంటి బట్టలు కట్టాలో, ఏలోహముతో చేసిన వస్తువులు ధరించాలో, ఏ చెప్పులు తొడుక్కోవాలో ఏయే బంతులను పెంచాలో-వేటిని పెంచకూడదో-ఒక విధమైన నిఘావుండేది ఒకవేళ ఈ నియమాలను అతిక్రమించినట్లయితే గ్రామ పెద్దలు ఈ హరిజనులను విలేపి అడిగే వారు. హరిజనులు చెదురు మదురుగా వుండటం వలన వర్ణ హిందువులు వీరికంటె ఎన్నో రెట్లు ఎక్కువ వుండటంవలనా ఈ సాంఘిక కట్టుబాట్లకు లొంగి కష్టాలను అనుభవించేవారు.

ఇటువంటి కుటుంబములో పుట్టిన యువకుడు శ్రీ మా రావు అంబేద్కర్ బారిస్టరుపట్టాన్ని, పి.హెచ్.డి పట్టాన్ని పొంది. ఒక ఉన్నతస్థానాన్ని చేరగలిగాడంటే ఆరోజులలో ఒక అసాధ్యమైన పనిని సాధించగలిగాడనే చెప్పాలి. ఎంత కష్టపడి ఈ విజయాన్ని సాధించారో మనం మలభంగా ఊహించవచ్చును, ప్రసిద్ధ రాజ్యాంగ న్యాయవాదిగా ఆర్థిక రాజకీయ సమస్యలపై ఒక నిపుణునిగా భారత రాజ్యాంగ రచనా ధురీణునిగా రచయితగా సాంఘికదురాచారాలపై పెరిగించే సంఘసేవకునిగా డాక్టర్ అంబేద్కర్ ఒక విశిష్టస్థానాన్నిఆక్రమించారు 30సంవత్సరాలుగా డాక్టరు అంబేద్కరు సాంఘిక సేవారంగములో ఒక విశిష్ట స్థానాన్ని ఆక్రమించారు. ఈయన వివాదానికి తానిచ్చే ఒక విశిష్టమైన వ్యక్తి ఈయన గ్రంథాలు రచనలు ఆలోచనలు రేకెత్తించేవిగాను చర్చకుతావిచ్చేవిగాను వుంటాయి.

అయితే ఒక సాంఘిక విప్లవ వాదిగా డాక్టర్ అంబేద్కర్ సేవలను ఒక్కసారి ఎనిమిదికోట్ల హరిజనులు మాత్రమే కాక ఇతర దళిత ప్రజానీకం జ్ఞప్తిలో వుంచుకొంటుంది 50 సంవత్సరాల క్రితం ఆయన సంఘ సేవా రంగములో అడుగిడినప్పుడు హరిజనులు ఎంతోదయనీయమైన స్థితిలో వుండేవారు 19వ శతాబ్దిలో ఆయన తనిపోయే సమయానికి [illegible] జనులు పాటి భారతీయులలో తలెత్తి తిరిగే స్థితికి ఆయన కొనితీసుకొని గారు, డాక్టర్ అంబేద్కర్ రంగములో ప్రవేశించకముందు వారి జనులు మానవులుగా పరిగణింపబడే వారు కారనే చెప్పాలి, ఆయన చనిపోయే సమయానికి మన రాజ్యాంగం వారికి ఇతర భారత పౌరులతో పాటు సమాన హక్కులను ప్రసాదించింది. ఈ వారు హరిజనులు ఒక సమున్నత